# <u>హారతి మీరేల ఇవ్వరే</u>

**రాగం:** ఆనంద భైరవి **తాళం:** మిశ్రచాపు

**ఆరోహణం:** స గ1 రి2 గ1 మ1 ప ద2 ప స̇

**అవరోహణం:** స̇ ని1 ద2 ప మ1 గ1 రి2 స

**<u>పల్లవి:</u>** హారతి మీరేల ఇవ్వరే | ________ 2
అంబకు మంగళ హారతి మీరేల ఇవ్వరే ||

**<u>అనుపల్లవి:</u>** హారతి మీరేల ఇవ్వరే జ్ఞాన విద్యలకెల్ల ప్రబలము | ________ 2
లీలతో పదియారు వన్నెల మేలిమి బంగారు తల్లికి || _______ 2
|| హారతి ||

**<u>చరణం-1:</u>** పాదములకు పూజ సేయరే |
మా తల్లికిపుడు పారిజాతపు హారమివ్వరే ||
ఆణిముత్యపు హారములు |
మొలనూలు గజ్జెలు జోడు అందెలు ||
రవల పాపిట బొట్టు ముక్కెర |
సమయముగా ధరియించు తల్లికి ||
|| హారతి ||

**<u>చరణం-2:</u>** ఇంత పరాకేలననరే రుద్రుని దేవికి |
చెంత నుండి పూజ సేయరే || ________ 2
శంకరీ ఓంకార రూపికి ||
కుంకుమాంకిత అలంకారికి |
పొంకమైన శుభంకరికి ||
|| హారతి ||

**<u>చరణం-3:</u>** లక్షవొత్తుల జ్యోతి కూర్చరే |
చెలులార మీరు పచ్చని పళ్ళారము వాల్చరే ||
రక్షితంబుగ ఇవ్వరే |
దాక్షిరంబుగ హారతులను ||
రాక్షస సంహారికిపుడు |
ముచ్చటలరి పాడుకొనుచు ||
|| హారతి ||

Kshetra Carnatic Classical & Kuchipudi Dance Classes
+91 9966200544